# ఆశల పల్లకిలో

## వి. శాంతి ప్రబోధ

దట్టమైన మబ్బుల్తో... ఉరుములూ మెరుపుల్తో... అల్లకల్లోలంగా ఉన్న ఆకాశం ---

పొలం గట్టుమీద... తుమ్మ చెట్టుకింద... కూర్చున్న ఆమె మనసులా వుంది!

తుమ్మ చెట్టుపై కట్టుకున్న గూటిలో గువ్వల జంట ఎందుకో కువ కువ లాడ్తున్నాయ్!

ఆ జంటలా.. తనూ ఓ తోడు తెచ్చుకోగలదా....?

గూడు ఏర్పరచుకో గలదా?

ఇందాక రాజు ఏమన్నాడు...?

అవునూ ఏమన్నాడు...?

"గంగా, నీ కిష్టమైతే నిన్ను పెళ్ళిచేసుకుంటాను. రేపటిలోగా నీ నిర్ణయం ఏమిటో చెప్పు!"

అంతే కదూ... అన్నదీ...

ఆ... అంతే!

అసలు... ఇది ఇంతకీ కలా... నిజమా...?

వెంటనే చేయిగిల్లి చూసుకుంది.

నిజమే...

అయితే....

అది ఎలా... సంభవం?

తనకు పెళ్ళా...?

'మరి నేను... నేను అందరి ఆడపిల్లల్లాంటి దాన్ని కాదే...?' ఆమెలో సంఘర్షణ.

ఆడ గువ్వ పిల్లలకు ఆహారం తెచ్చినట్లుంది. నోటితో తినిపిస్తోంది!

అందరి ఆడపిల్లల్లాగే తనకీ పెళ్ళి చేసుకోవాలనీ... పిల్లా పాపల్తో ఆనందంగా గడపాలనీ... ఎన్నెన్నో కోరికలు!

కానీ...

భాషకు అందని భావమేదో... 'గొంతుకు అడ్డం పడ్తోంది!

తన జీవితం... పరిస్థితీ... అంతా అతనికి సుస్పష్టం!

అయినా... చేయి అందిస్తానంటు న్నాడు! తోడూ, నీడా అవుతానంటున్నాడు!

తనలోనే... ఏదో సంకోచం! మళ్లీ అతడు రేపు కాదంటే...?

ఊహుఁ తనకుతానై కోరివచ్చి... మళ్లీ కాదంటూ వెళ్లిపోతాడా?

ఆలోచిస్తోన్న ఆమెకి తన జీవితంలో జరిగిన సంఘటనలు ఒక్కటొక్కటే గుర్తొచ్చాయి!

✪ ✪ ✪ ✪ ✪ ✪

"నారాయణ తల్లి పొద్దుగాల్ల చచ్చిపోయిందట. శవాన్ని లేపుతున్రట! శవం ముందు డేన్స్ చెయ్యాలట! పోయిరావే!" గంగమణితో చెప్పింది పీరమ్మ.

గంగమణి గుండె గుభేల్ మంది!

పాడెమీద శవాన్ని తీసుకెళ్తాంటే... డప్పులెట్లాకొడ్తే అట్లా డాన్స్ చేస్తూ శ్మశానం దాకా తమ కులం ఆడోళ్లు ఎళ్లాలి!

"ఛీ...ఛీ... ఆ... పోకిరి పోరగాల్లు చేసే... ఆకతాయి పనులకి అంతే ఉండదు!" తిట్టుకుంది.

శవం ముందు ఆడ్తే... వాళ్లు నోట్లిస్తారు! ఆ నోట్లు పిన్నులకు గుచ్చి జాకెట్లో పెడ్తారు... ఆగడమెక్కువైతే జాకెట్లో దోపుతారు! పైగా వెక్కిరిస్తారు! సారా సీసాలిచ్చి తాగమంటారు! కిక్కెక్కితే సీసాలు తలమీదెట్టుకుని ఆడమంటారు.

వాళ్ళు చేసే చేష్టలు, చూసే చూపులు, మాట్లాడే మాటలు వింటే... జీవితమంటేనే రోతపుడ్తుంది! వచ్చే పదో... ఇరవయ్యో డబ్బుల కోసం, ఛీ.. వాళ్లందరి చేష్టలూ భరించాలి!

ఇదీ ఒక బ్రతుకేనా?

ఒద్దు... నేనూ అందర్లా గౌరవంగా బ్రత కాలి... మనసులోనే అనుకొంది గంగమణి.

"లెయ్యే... లే... గట్ల కూసున్నవేంది? నువ్ గూడ మళ్లీ ఆడరాదూ" అంది తల్లి పీరమ్మ.

నాగమణి, పోశవ్వ, మల్లమ్మ, సాయమ్మ "పోదాం పదే" అంటూ వచ్చారు.

"నేను రాను! మీరు పోతే పొండి!" అంది గంగమణి. వాళ్ళంతా వెళ్ళి పోయారు!

పీరమ్మ కూతురుకేసి చురచురా చూసింది. తర్వాత కాస్సేపటికి గంగమణి కోసం నారాయణ మనుషులు వచ్చారు. రానని ఖచ్చితంగా చెప్పింది గంగ.

"ఎందుకు రావ్...? నువ జోగుదానివి. రానంటే ఎట్లా? రావల్సిందే" పట్టు పట్టారు.

"ముందుగాల మీ అక్క జెల్లల్తోని, పెళ్ళాం పిల్లల్తోని ఆడించున్రి. గప్పుడు నేన్ కూడా వచ్చి ఆటాడ్త" కోపంగా అంది.


"పెద్దోల్తో గట్ల మాట్లాడ్త వేందే?" మందలించారు తల్లిదండ్రులు .

"ఎందే పాపం పోనీ అని ఊకుంటే... నెత్తిమీద కొచ్చినయ్ కండ్లు? మావోళ్లకూ నీకూ పోలికా...?" అంటూ కోపం పట్టలేక కొట్టడానికి లేచారు వచ్చిన వాళ్ళు!

అంతే.... చెంగున ముందుకు దూకి లేడి పిల్లలా పరుగెత్తి... పంట పొలాల్లో దాక్కుంది.

ఈ జోగినీ పుట్టుక ఎందుకు పుట్టానా... అని దు:ఖం తన్నుకొచ్చింది! ఎంతసేపో ఏడ్చింది... ఆ తర్వాత అనుకుంది. పుట్టుకలో తప్పేం! లేదనీ... తనూ అందర్లాగే పుట్టిందనీ...!.

అయితే... తన దుస్థితికి కారణం ఎవరు... పరిపరి విధాల ఆలోచించింది. తనను జోగినిగా చేసింది తల్లిదండ్రులే... కాబట్టి వాళ్లే కారకు వాళ్ళపై పట్టరానంత కోపం వచ్చింది!



అప్పుడు........

పొలం గట్టుమీద చాలాసేపు అలాగే కూర్చుంది... పచ్చని పంట పొలాలకేసి చూస్తూ! కాసేపట్లో... ఆమె తన బాధ మర్చిపోయింది.

అబ్బ ఈ పొలాలు పచ్చగా... అందంగా... ఆనందంగా... ఎంత బావున్నాయ్! ఆలోచిస్తోన్న ఆమెకు అందం అంటే ఏమిటో అంతకు ముందు రోజు జరిగిన సంఘటన కళ్ళముందు మెదిలింది.

✪ ✪ ✪ ✪ ✪ ✪

"అబ్బ...ఏం అందంరా దానిది! రోజుకో రకంగా కొత్త కొత్త అందాలు! ఎవడో అదృష్టవంతుడు! "



నీళ్ళ బిందెతో పంపు దగ్గర నుండి ఇంటికి వస్తాంటే... విన్పించిన మాటలకు...చిరాగ్గా ఫీలయింది.

కాటికి కాళ్ళు చాచిన ముసలోడి కాడ్నించి... నూనూగు మీసాలొచ్చే కుర్రాడి దాకా అందరి చూపులూ తనమీదే! అవకాశం దొరికితే అనుభవించాలనుకునే వారే!

తమ్ముడు సచ్చిపోయిండు . ఇంక మిగిలిన పిల్ల గాండ్రు మంచిగ ఉండాల్నని నిన్ను ఎల్లమ్మకు ముడుపు కట్టమని అనుకున్నం. ఇప్పుడు నువ్వట్లంటే ఎట్లనే... " అంది భయంగా పీరమ్మ.

"అసలు మీరు మనుషులేనా...? కన్నబిడ్డ జీవితం నాశనం చేస్తామంటున్రు. అసలు ఆ దేవత ఎవరే....? ఆడదాన్తో ఆడదానికి ఎవరన్నా పెళ్ళిచేస్తారా? మీ కోసం... మీ స్వార్థం కోసం నా

## "కొత్త కొత్త అందాలు! ఎవడో అదృష్టవంతుడు!"

ఈ వెకిలి వేషాలూ... ఆకతాయిల మాటల్లూ... భరించలేకనే ఆ మధ్య బడి మానేసింది. ఇంట్లోంచి అడుగు బయట పెట్టాలంటేనే భయపడ్తోంది.

నీళ్ళ బిందెతో ఇంట్లో అడుగెట్టిన గంగకు తల్లిదండ్రులు ఎవర్తోనో మాట్లాడటం కన్పించింది.

ఎవరా అని చూసింది. అతను దొర పంపిన మనిషి. తల్లితో ఏదో మాట్లాడుతున్నాడు. చెవులు రిక్కించింది. తనువైల పడాల్న! తనతో కన్నిర్కంకయ్యే ఖర్చంతా దొరే పెట్టుకుంటాడట! ఏదేదో చెప్పుకు పోతున్నాడు దొర మనిషి.

మైల పట్టం అంటే... ముందు ఎల్లమ్మ దేవతతో పెళ్ళిచేస్తారు. తాళి పోతరాజు కడ్తాడు... రెండు తేలు బిళ్ళల్ని తాళి బొట్టుగా కడ్తాడు! ఆ రోజు నుండి ఆమె శరీరం ఊరందరి సొత్తు! ఎవరికీ ఆమె మనసుతో పన్లేదు... పనంతా ఆమె శరీరంతోనే!

వాళ్ళిచ్చిన డబ్బుతో జీవితం సాగించాలి! డబ్బు చాలకపోతే కూలికి పోవాలి! పిల్లలు పుడ్తే... వాళ్ళకి తండ్రి ఉండడు!

'అమ్మా... నాన్న ఏడి'? అని అడిగితే తను ఎవర్నీ చూపలేదు! ఆలోచిస్తోన్న గంగమణి తల్లి మాటల్తో ఉలిక్కి పడింది.

"గంగా.... నీ అదృష్టం మంచిగుందే... అన్నీ దొరే చూస్కుంటాడట! మైలపడటానికి ఏర్పాట్లు చేయమం టుండు! వచ్చే వారం మంచి రోజు చూసి లగ్గం పెట్టుకోవాలె" అంది పీరమ్మ గంగ బుగ్గలు నిమురుతూ...

గంగ తల్లి చేతుల్ని దూరంగా తోసింది. ఆమె మాటలు గంగకు కంపరం కల్గించాయి.

"అమ్మా... అందరూ బిడ్డలకు పెండ్లి చేసి అత్తగారింటికి పంపుతారు గానీ నువ్వేందే నన్ను ఇట్ల ఎవడికో మైల పడేత్త నంటవ్!" అడిగింది కోపంగా.

"గట్లనకే బిడ్డా... నిన్ను నీ సిన్నప్పుడు ఎల్లమ్మకి ముడుపు గట్టిన! నువ్ కాదంటే ఆ దేవతకి కోపం వస్తదే!" అంటూ గంగమణి నోరు మూసింది పీరమ్మ.

'దేవతకు ముడుపు కట్టిన్రట... దేవతకు... అక్కడి కదేదో గొప్పపని చేసినట్టు' గొణుక్కుంది గంగమణి.

"అట్లనకే బిడ్డా! ఎల్లమ్మకు కోపం వస్తది, నీకు ఐదేళ్ళప్పుడు ఊరంతా గత్తరొచ్చింది, ఆ గత్తరకు నీ

జీవితాన్ని బలిజేస్తర? చావనన్నా ఛస్తాగానీ నేను... మైలపడేది లేదు!" స్థిరంగా చెప్పింది గంగమణి.

"అట్లనకే.... దొర కన్నెరికం జేసినంక యాద్గిరి నిన్ను చూసుకుంటానంటున్నాడు. బాగా డబ్బున్నోడు, నిన్ను మంచిగ చూసుకుంటాడు." చెప్పాడు గంగమణి తండ్రి సాయిలు.

' యాద్గిరి... ఛీ... వాడ్ని జూత్తేనే... తనకి కంపరం...! గున్నేన్గులా గునగున నడుత్తూ గార పళ్ళతో... మేక నమిలినట్లు ఆకు నముల్తూ...వాడి మొఖానికి తను గావాలా...' ఒంటి మీద తేళ్ళూ... జెర్రులూ... పాకినట్లు..... కడుపులో చేయిపెట్టి కెల్కినట్లయింది గంగమణికి.

'ఎట్లయినా మైలపట్టం తప్పించు కోవాలి, ఏంజేయాలిప్పుడు?'

ఆలోచిస్తోన్న గంగమణికి నీరడి రాజమణి చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

ఏమీ తెలియని పిల్లల్ని చిన్న తనంలోనే జోగినిగా మార్చడం తప్పట! పెద్దవాళ్ళు గత్తర వస్తేనూ, మగ పిల్లలు లేకపోతేనూ, ఇంక ఏదన్నా రోగాలూ, రొష్టులూ వచ్చినప్పుడూ మూఢనమ్మకంతో, స్వార్థంతో ఆడపిల్లలను జోగిన్లుగా చేయడం తప్పంది.

కొంత మంది ముందు కొచ్చారట...! జోగినుల బ్రతుకులు బాగుచేయడం కోసం !

వాళ్ళు... 'ఒసే...జోగి... అసే... జోగి' అనరట! చిన్నచూపు చూడ్రట! చెల్లెమ్మా అని ప్రేమతో పిలుస్తారట!

అక్కడ ఎవరైనా పెండ్లి చేస్కుంటా మని ముందుకొస్తే... పెండ్లి గూడా చేత్తారట!

అబ్బ ఎన్ని విషయాలు చెప్పింది రాజమణి....?

✪ ✪ ✪ ✪ ✪ ✪

రాజమణి చెప్పిన విషయాలు ఆమెలో నూతనోత్సాహాన్ని కల్గించాయి.

ఇక ఇలస్యం చేయకూడదు.

రేపే... రాజుని తీసుకుని వాళ్ళ దగ్గరకు వెళ్లాలి తనూ అందర్లా పెళ్లిచేసుకుని గౌరవంగ బ్రతకాలి. దృఢంగా నిశ్చయించుకుంది ఆమె.

అంత వరకూ అల్లకల్లోలంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ప్రశాంతంగా మారింది! ✪

★ ★ ★